# International Journal of Multidisciplinary Educational Research

ISSN : 2277 - 7881 : PEER REVIEWED & REFERRED INTERNATIONAL JOURNAL IJMER,
VOLUME:13 ISSUE : 8(4) AUGUST : 2024
IMPACT FACTOR : 9.014(2024) IC VALUE : 5.16 ISI VALUE : 2.286


## International Telugu Seminar

## "తరతరాల తెలుగు వారి జానపద కళారూపాలు"


Executive Editor
**Dr. Menda Devananda Kumar**
M.A.,M.A.,M.Ed., M.Phil., Ph.D., NET

Editor-in-Chief
**Prof. Dr. Victor Babu Koppula**
M.A.,M.A.,M.Phil.,PDF.,D.Litt


Scanned with CamScanner

# డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి
# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం,

## ఎన్.టి.ఆర్. జిల్లా

కృష్ణా యూనివర్శిటి మచిలీపట్నం వారి అనుబంధ కళాశాల



## ఒకరోజు అంతర్జాతీయ సదస్సు

(ఆన్‌లైన్ & ఆఫ్‌లైన్)

తేది : 13-09-2024



## అంశం

## "తరతరాల తెలుగువారి జానపద కళారూపాలు"

సదస్సు అధ్యక్షులు :

**డా॥ ఇల్ల రవి**

ప్రిన్సిపాల్,


డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాల, మైలవరం.

సదస్సు సంచాలకులు :

**డా॥ మెండా దేవానంద్ కుమార్**

తెలుగు శాఖాధ్యక్షులు, డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి

ప్రభుత్వ కళాశాల, మైలవరం.



Scanned with CamScanner


# CONTENT

Volume 13 Issue 8(4) August - 2024

Title of Article and Author


| Sl. No. | Title of Article | Author | Page Rage |
|---|---|---|---|
| 1. | మాలల మహత్తరమైన ఉరుము నృత్యం | - డాక్టర్ మెండా దేవానంద కుమార్ | 01-04 |
| 2. | గిరిజన నృత్య రీతులు | - డాక్టర్ పొట్లూరి శ్రీనివాసరావు | 05-09 |
| 3. | తెలుగు క్రైస్తవ సాహిత్యములో బుర్రకథలు - సామాజిక దృక్పథం | - డాక్టర్ జి. బి. ఆనందకుమార్ | 10-14 |
| 4. | భరతావనిలో విలసిల్లుతున్న మన జానపద నృత్యాలు | - డాక్టర్ చుక్క యశోద | 15-18 |
| 5. | జానపద సాహిత్యం - కుటుంబ సంబంధ స్త్రీల గేయాలు | - డాక్టర్ సిరిశెట్టి సత్యనారాయణ | 19-23 |
| 6. | జముకుల, బుడబుక్కల జానపద కళారూపాలు - పరిశీలన | - నామ శ్రీకాంత్ | 24-28 |
| 7. | పూర్వకాలములో తెలుగువారి జానపద కళారూపాలు | - డాక్టర్ జి. వెంకట లాల్ | 29-32 |
| 8. | సామాజిక జీవన దర్పణాలు - సామెతలు | - డాక్టర్ బాశెట్టి లత | 33-38 |
| 9. | కనుమరుగైన జానపద కళారూపం - యక్షగానం | - డాక్టర్ బి. శ్రీనివాసరావు | 39-41 |
| 10. | అంతరించిపోతున్న ఉత్తరాంధ్ర జానపద కళారూపాలు - ప్రపంచీకరణ నేపథ్యం | - డాక్టర్ జి. రవికుమార్ | 42-46 |
| 11. | నేటికీ నిలిచిన జానపద కళారూపం - కోల సంబరం | - తంత్రవహి శ్రీరామమూర్తి | 47-50 |
| 12. | జానపద వైద్యం - పరిశీలన | - డాక్టర్ ఆతుకూరి వెంకటేశ్వర్లు | 51-55 |
| 13. | తరతరాల తెలుగువారి జానపద కళారూపాలు - పల్నాటి వీర విద్యావంతులు | - పేర్లి దాసు | 56-58 |
| 14. | జానపద సాహిత్యములో కట్టుకథలు - అద్భుత కథలు | - డాక్టర్ డి. సత్యలత | 59-61 |
| 15. | జానపద స్త్రీల గ్రామీణ గేయ కళ | - డాక్టర్ కంకిపాటి రాజా | 62-66 |
| 16. | జానపద కళారూపాలు - హాస్య ప్రాధాన్యత | - శ్రీమతి పూషదవరపు దేవి | 67-70 |
| 17. | తెలుగు జానపద కథలు - విశ్లేషణ | - డాక్టర్ బి. రాజారత్నం | 71-75 |
| 18. | జానపద విజ్ఞానములో కోలాటం - సామాజికత | - డాక్టర్ బూర్గుల స్వరూప | 76-80 |
| 19. | జానపదములో జాతర సాహిత్యం | - డాక్టర్ దార్లపూడి శివరామకృష్ణ | 81-84 |
| 20. | అనంతలో అంతరిస్తున్న జానపద కళారూపాలు | - డాక్టర్ బత్తల అశోక్ కుమార్ | 85-89 |
| 21. | హరికథలు, పిట్ట కథలు - రసాభాస | - అంబటిపూడి సుబ్రహ్మణ్యం | 90-91 |
| 22. | జానపద వేడుకల్లో కోలాహలం - కోలాటం | - డాక్టర్ కసుకుర్తి ఈశ్వరమ్మ | 92-95 |
| 23. | చిత్తూరు జిల్లాలోని బాలల గేయాలు | - డాక్టర్ ఎల్. కస్తూరి | 96-100 |
| 24. | జానపద కళారూపం - బుర్రకథ పరిచయం | - డాక్టర్ ఎం. విజయభాస్కర్ | 101-104 |
| 25. | జానపద కళారూపాలు - గరగ నృత్యం | - డాక్టర్ ఎం. మాంతయ్య | 105-107 |
| 26. | జానపద కళలు, బుడిగె జంగాల సంస్కృతి | - డాక్టర్ ఎన్ దీపిక, డాక్టర్ ఎం. రమేష్ బాబు | 108-112 |
| 27. | తరతరాల తెలుగువారి జానపద కళారూపం - యక్షగానం | - డాక్టర్ పి. కమల సుధారాణి | 113-117 |
| 28. | బౌద్ధుల కాలములో విరాజిల్లిన కళలు | - డాక్టర్ బి. సుబ్బారావు | 118-120 |
| 29. | జానపద సాహిత్యం - పిల్లల పాటలు | - డాక్టర్ ఎల్. జ్యోతీశ్వర నాయుడు | 121-125 |
| 30. | తెలుగువారి జానపద కళారూపం - చెక్క బొమ్మలాటలు | - గోవాడ శేషారత్నం | 126-128 |
| 31. | జానపద సంపద పురి - విక్రమ సింహపురి | - కె. అమృత జ్యోత్స్న | 129-133 |
| 32. | అనంతపురం జిల్లా చక్కని కళారూపం - చెక్కభజన | - కె. రామకృష్ణ | 134-138 |
| 33. | జానపద కళారూపం వీధి నాటకం - వివిధ రూపాలు | - కె. ఎస్. అన్నపూర్ణాదేవి | 139-143 |
| 34. | జానపద గేయాలలో సామాజిక విషయాల ప్రస్తావన పరిశీలన | - ఎల్. నరసింహారావు, యం.ఇందువదన, పి.ఎం.అచారి | 144-148 |
| 35. | తప్పెట నృత్యం | - ఎన్. అరుణ్ కుమార్ | 149-151 |
| 36. | విద్యా బోధనలో తోలుబొమ్మల పాత్ర | - పిల్లి గోవిందరాజులు | 152-154 |
| 37. | తోలుబొమ్మలాట కళాకారుల సామాజిక జీవన చిత్రణ | - ఎస్. శివయ్య నాయక్ | 155-159 |
| 38. | సేద్యపు ప్రజల స్వేదపు పాటలు | - సాదుల విజయ భార్గవి | 160-163 |
| 39. | విలక్షణ జానపద కళారూపం పగటి వేషం | - షేక్ షహనాజ్ బేగం | 164-168 |
| 40. | కొరవంజి - ప్రదర్శనలు | - డాక్టర్ బి. సరస్వతి | 169-172 |


Scanned with CamScanner


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :9.014(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017),Peer Reviewed and Refereed International Journal
Volume:13, Issue:8(4), August:2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in
DOI: www.ijmer.in.2024/13/08/4
ఒకరోజు అంతర్జాతీయ సదస్సు "తరతరాల తెలుగువారి జానపద కళారూపాలు"

# అంతరించిపోతున్న ఉత్తరాంధ్ర జానపద కళారూపాలు – ప్రపంచీకరణ నేపథ్యము.

10

డా. జి. రవికుమార్,
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల – నరసన్నపేట,
శ్రీకాకుళం జిల్లా.
చరవాణి : 9493577863.

జానపద విజ్ఞాన అధ్యయనంలో చివరి భాగము జానపద కళలు. మానవజాతి ఎంత పురాతనమైనదో జానపద కళారూపాలు కూడా అంతే పురాతనమైనవి. జానపద కళారూపాలను పరిచయం చేయడమంటే మన పూర్వీకుల సంస్కృతిని కూడా పరిచయం చేసినట్టే అవి వారి జీవన విధానంతో పెనవేసుకున్నాయి. జానపదుల వినోదం ప్రధానంగా వారి ఆశలకు, ఆశయాలకు దర్పణంగా ప్రచారం పొందాయి. శాస్త్రీయ కళలకు రాజులు, పండితులు పోషకులు మరియు ప్రేక్షకులైతే జానపద కళలకు జనపదాలు, జానపదులు పోషకులు మరియు రక్షకులుగా చెప్పవచ్చును. ఆంధ్రుల సాంఘిక చరిత్ర రెండు వేల సంవత్సరాల నాటిది. ఆంధ్రదేశంలో అనేకానేక జానపద కళారూపాలను ఎందరో పరిశోధకులు తెలుగు జాతికి తరతరాల వారసత్వ సంపదగా గుర్తించి వెలికి తీశారు. ఆంధ్రదేశంలోనే ఉత్కలాంధ్రగా పేరుపొందిన ఉత్తరాంధ్రలో అటు' ఉత్కళము'. అనగా ఒరిస్సా ఇటు ప్రాచీన కళింగం కలిసి రెండు స్థానిక నాగరిక మరియు సంస్కృతుల సంగమంగా వెలసిన ఉత్తరాంధ్రలో కూడా అనేక జానపద కళారూపాలను మనం దర్శిస్తాము.

**ఉత్తరాంధ్రలోని ప్రసిద్ధ జానపద కళారూపాలు :**

రంజకవరు, తప్పెటగుళ్ళు, బుడబుక్కల వారు, ఓ పాట( వీధి భాగవతం), పగటి వేషాలు ( పులి వేషం, తాట్రాజు వేషం మొదలగునవి), భజనలు, చెక్కభజనలు, కర్ర సాము, సాము గరిడీలు మొదలగు జనరంజకమైన జానపద కళారూపాలతో ప్రాచీన ఉత్తరాంధ్ర జానపద సంస్కృతికి నిలువుటద్దంగా నిలిచింది.

**రంజకవరు** :

ఈ కళారూపాన్ని శ్రీకాకుళం జిల్లాలో అంపోలు – అద్దవరం( నేడు ఆదవరంగా పిలవబడుచున్నది) ప్రాంతానికి చెందిన విశ్వబ్రాహ్మణ కులస్తులు పోషించే కళగా ప్రసిద్ధికెక్కినది. శివపార్వతుల కళ్యాణం మొదలగు ఘట్టాలను ధ్వని ప్రధానమైన బృంద ప్రదర్శన చేసేవారు. ఇందులో 'బుంజ' అనువాద్య పరికరము ప్రధాన ఆకర్షణగా



Scanned with CamScanner

గల ధ్వని ప్రధాన జానపద కళ. వి.ఆంజనేయులు, మిరియాల కోటిలింగం మొదలగు వారు ప్రముఖ బుంజ వాద్య కళాకారులు.

**తప్పెటగుళ్ళు :**

ఉత్తరాంధ్రలోనే కాక ఆంధ్రదేశమంతటా వ్యాప్తి చెందినప్పటికీ ఈ కళను ఉత్తరాంధ్రలోని గొల్ల జాతికి చెందినవారు తమ కుల పండుగలైన గంగమ్మ జాతర( గావు సంబరాలు), రామయ్య తండ్రి సంబరాల్లో ప్రదర్శిస్తుంటారు. ఈ కళకు ప్రధాన ఆకర్షణ తప్పెట, కాలి మువ్వలు. కోరాడ పోతప్పదు షేర్ మహమ్మద్ పురానికి చెందిన ప్రముఖ కళాకారుడుగా ప్రసిద్ధి.

**బుడబుక్కల వారు :**

వీరిని చూసి చిన్న పిల్లలు భయపడేవారు. వీరు వాయించే చర్మవాజ్య పరికరం విచిత్రమైన శబ్దం చేస్తుంది. ఇటీవల జముకుల గాయకునిగా సామాజిక మాధ్యమాలలోనూ కొన్ని సినిమాల్లోనూ పరిచయం కాబడిన బోనెల అసిరయ్య శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన కళాకారుడు.

**ఓ పాట :**

ఒక రకంగా వీధి భాగవతం గా చెప్పవచ్చును. దసరా తర్వాత వచ్చే గౌరీ పూర్ణిమ సందర్భంగా పక్షం రోజులపాటు జరుగు వేడుకలలో వివిధ జానపద కళలతో పాటు ఓ పాటను కూడా మూడు లేదా ఐదు రోజులపాటు ప్రదర్శించేలా ఏర్పాటు చేసేవారు. ప్రధానంగా నలదమయంతుల కథ, సారంగధర కథ, శివపార్వతుల కళ్యాణం మొదలగునవి చెప్పేవారు. ఇందు ప్రధాన కథకుడు ఒక చేతిలో చెక్కలు మరో చేతిలో తాళాలతో లయాత్మకంగా వాయిస్తూ

హరిహర నారాయణా – ఆదినారాయణ
కరుణించి మమ్మేలు – కమల లోచనుడా!

అను పల్లవితో కథా గానం చేస్తుండగా ఇద్దరు వంత పాటగాళ్లు చిరు తాళాలను వాయిస్తూ ప్రధాన కథకుని అనుసరిస్తారు.

**పగటి వేషాలు :**

వీటిని గ్రామాల్లో ఎక్కువగా గౌరీ పూర్ణిమ సందర్భంగా ప్రదర్శించేవారు. మొదట నెల రోజులు, తర్వాత 15 రోజులపాటు అటు తరువాత ఏడు రోజులకు పరిమితం కాబడ్డాయి. ఇందులో ప్రధాన ఆకర్షణ పులి వేషం (వాలకం), తాట్రాజు వేషం. పులి వేషాన్ని ఆ బాల గోపాలం ఎంతో ఇష్టంగా తిలకించేవారు. భీకర దప్పుల మోతకు లయాత్మకంగా ఎగురుతూ, చిందులు వేస్తూ జంతు నృత్యం చేయు పులి వేషగాళ్ళు ఊరినంతా చుట్టి కొన్నిచోట్ల పోరాట దృశ్యాలను ప్రదర్శించేవారు. రెండవది తాట్రాజు వేషం. జానపదుల రాజు. అజేయుడు ఓటమి ఎరుగని యోధుడు.



Scanned with CamScanner

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARC
ISSN:2277-7881; IMPACT FACTOR :9.014(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017),Peer Reviewed and Refereed International Journal
Volume:13, Issue:8(4), August:2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in
DOI: www.ijmer.in.2024/13/08/4


అతనికి గల సురాపానము చెడు అలవాటు కారణంగా అతని అనుయాయులు మత్తుమందు కలిపి బంధించి శత్రువులకు అప్పగించుట ఇతివృత్తంగా సాగే జానపద కళా ప్రదర్శన. దీన్ని స్త్రీలు పురుషులు అంతా ఆసక్తిగా తిలకించేవారు. ఇదే సందర్భంగా ప్రదర్శించే ఇతర వేషాలు కోయదొర, ఎరుకల సాని వేషం, సుబ్బిశెట్టి వేషం, పంతులు వేషం, మందులోడి వేషం మొదలగునవి కొంత హాస్యము మరికొంత జానపద జీవన వైచిత్రిని వ్యక్తీకరించేవి. పైన తెలిపినవన్నీ వాలకాలుగా పిలువబడే బహురూపాల ప్రతిబింబాలుగా చెప్పవచ్చును.

**భజనలు/చెక్కభజనలు :**

పర్వదినాలలో ఆయా గుడి గోపురాలలో చేసేవి భజనలు. పూర్తిగా దైవ సంబంధ గేయాలు, కీర్తనలతో సాగేవి. వీరు బృందాలుగా ఏర్పడి ఇతర ప్రాంతాలకు కూడా వెళ్లి తమ ప్రదర్శనలు ఇచ్చేవారు. చెక్కభజనలు సంక్రాంతి, గౌరీ పూర్ణిమ సంబరాల్లోనూ, జాతరలలోను ప్రధానాకర్షణగా చెప్పదగిన జానపద కళ. దీనిలో 12 నుండి 16 మంది వ్యక్తులు చేతిలో ఇమిడిపోయే చెక్కలతో చేసిన చిరు తాళాలు అమర్చిన పరికర సాయంతో వాయిస్తూ లయాత్మకంగా అడుగు వేస్తూ ప్రధాన గాయకుడు పాడే కీర్తనను వంత పాడతారు. మొదట నెమ్మదిగా ఆరంభమై చివరికి వేగాన్ని పుంజుకుంటుంది.(ఈ లయాత్మక గానం) ఈ వేగత్వమే ప్రేక్షకులను కన్నులార్పకుండా చూసేలా కట్టిపడేస్తుంది. ఈ భజనల్లో రామదాసు, త్యాగయ్య కీర్తనలు కొంత జానపద బాణీలలో ఆలపించడం పరిపాటి.

**కర్ర సాము/ సాము గరిడీలు :**

వీటిని గ్రామదేవతల జాతరలలోనూ సంక్రాంతి /ఉగాది సంబరాల్లోనూ ప్రదర్శిస్తారు. కర్ర సాము నేడు సినిమా మాధ్యమంలో కూడా పరిచయం కాబడుతుంది. ఇది ప్రాచీన జానపదుల యుద్ధ విద్యలకు ప్రతీకగా చెప్పవచ్చును. సాము గరిడీ కర్ర సాముకు భిన్నమైన జానపద కళా రూపము. ఇందులో పాల్గొన్న ఇరువురు ఎడమ చేయి మోచేతి దాకా కవచం లాంటి తొడుగు చివరన మొనతేలి ఉండే ' పటక ' అనబడే ఆయుధాన్ని ధరించి కుడి చేతితో ' చేడి' అనే పిలువబడే ఆయుధంతో ఒకరినొకరు తలపడతారు. దీన్ని ఒకానొక ప్రాచీన జానపద యుద్ధకళగా అభివర్ణిస్తారు.

**ప్రపంచీ కరణ నేపథ్యము :**

ఈ జానపద కళారూపాలన్నీ ఉత్తరాంధ్రలో సుమారుగా 90వ దశకం వరకు ఆబాల గోపాలాన్ని అలరించాయనడంలో అతిశయోక్తి లేదు. గ్రామాల్లో ముఖ్యంగా దసరా ఉత్సవాలు, గౌరీ పూర్ణిమ సందర్భాల్లోనూ, సంక్రాంతి సంబరాల్లోనూ గ్రామస్తుల జీవితాలలో పెనవేసుకు వర్ధిల్లాయి. తరువాత కాలంలో టెలివిజన్, రేడియో, సినిమా ప్రభావానికిలోనై కొంత ఉనికిని కోల్పోయినప్పటికీ పైన తెలిపిన ప్రసారమాధ్యమాలలో సరికొత్తగా ప్రదర్శించబడుతూ ప్రజల హృదయాలను రంజింపచేస్తూ కొంతమేరకు జీవించాయి. అనంతర కాలంలో వచ్చిన


Scanned with CamScanner

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARC
ISSN:2277-7881; IMPACT FACTOR :9.014(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017),Peer Reviewed and Refereed International Journal
Volume:13, Issue:8(4), August:2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in
DOI: www.ijmer.in.2024/13/08/4


ప్రపంచీకరణ ప్రభావ ఫలిత నవ నాగరికత విలాస జగత్తులో నేడు ఆయా జానపద కళారూపాలు మరుగున పడి అంతరించే దశకు చేరుకున్నాయి.

సాధారణంగా కులవృత్తులను ఆశ్రయించి జానపద కళలు మనుగడ సాగించేవి. వివిధ కులవృత్తుల కూటమిగా ఆయా కళలు ప్రదర్శించబడి గ్రామస్థాయిలో జీవనాన్ని కొనసాగించేవి. ఉదాహరణకు గంగిరెద్దుల వారు, హరిదాసులు తమ కళ ను ప్రదర్శించి దాతలు ఇచ్చే వాటితో బతికేవారు. నేడు పాశ్చాత్యప్రభావం ప్రపంచీకరణ కారణంగా ఆయా కుల వృత్తులకు ఆదరణ కరువై వారు తమ వృత్తులకు స్వస్తి పలికి పట్టణాలకు, నగరాలకు వలస వెళ్లి భవన నిర్మాణ రంగంలోనూ ఇతర పారిశ్రామిక రంగాలలోనూ స్థిరపడుట ద్వారా కులవృత్తులు ఛిన్నాభిన్నమవుతున్నాయి. ఫలితంగా వారి నాశ్రయించిన కళారూపాలు కూడా కనుమరుగవుతున్నాయి. పారిశ్రామికీకరణకు, ప్రపంచీకరణకు ముందు కూడా మన పల్లెల్లో పేదరికం ఉండేది. మానవ సంబంధాలూ ఉండేవి. జాతి వారసత్వంగా చెప్పబడిన జానపద కళాకారులు, కళారూపాలు ఉండేవి. కానీ ఆత్మహత్యలు లేవు. జీవితంలో విసిగి వేసారిన మానవుణ్ణి కళలు కొంతమేర సాంత్వన పరిచి ఆశావహులను చేసేవి. నేడు కళను నమ్ముకున్న కళాకారులకు ఆదరణ కరువై ఆత్మహత్యలు చేసుకునే స్థితి దాపురించింది. ఈస్థితికి పాశ్చాత్య ప్రభావము మరియు ప్రపంచీకరణ కారణమనక తప్పదు.

ఇటీవల ప్రదర్శనా మాధ్యమాలలో అంతరించిపోతున్న జానపద కళలను పునరుజ్జీవింప చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నప్పటికీ (రేలారె రేలా వంటివి) వాటిని జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం చేసినప్పటికీ ఒక కళగా ఉనికిని కోల్పోతున్నాయి. వేదికలెక్కిన కళారూపాలు పుట్టి పెరిగిన పల్లెల్లో మటుమాయమవుతున్నాయి. దీనికి గల ప్రధాన కారణం వాటి ప్రసారము, ప్రచారము మొదలగునవి బహుళ జాతి సంస్థలు నిర్వహించుట ద్వారా ఆయా సంస్థల లాభార్జన, ప్రచార స్థాయిలు పూర్తయిన పిమ్మట వాటికి తిలోదకాలు ఇస్తున్నాయి. ఇదంతా స్వలాభాపేక్షతో కూడిన కపట ప్రేమ. ఒక సందర్భంలో గోరా శాస్త్రి గారు అన్నట్లు సప్తాహాల వలన(చేనేత సప్తాహాలు) చేనేత పని వాళ్ళ సమస్యలు పరిష్కారం కావని దానికై ప్రభుత్వము, ప్రజలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. అదే విధంగా ప్రభుత్వం ఓవైపు గ్రామాలను నగరాలుగా మార్చాలన్న దృఢ సంకల్పంతో వ్యవసాయాన్ని, చేతివృత్తులను, కులవృత్తులను కనుమరుగయ్యేలా చేసి ప్రత్యామ్నాయ జీవన విధానాల్లోకి వారిని మళ్లించి దాన్నే వారు సాధించిన గొప్ప నాగరిక ప్రగతిగా, అభ్యుదయంగా ప్రచారం చేసుకుంటున్నారు. దీనికి గల కారణం ప్రపంచీకరణ విధానాలను అవలంబించడం వారి మార్గదర్శనంలో పరిపాలన కొనసాగటమేనన్నది ముమ్మాటికీ కాదనలేని సత్యం.

ప్రపంచీకరణ ఫలితంగా విశృంఖలంగా విస్తరిస్తున్న సామాజిక మాధ్యమాలలోని జానపద కళారూప ఖండాలను ( చిన్న చిన్న భాగాలు) లైక్ కొట్టి షేర్ చేసే సంస్కృతికి అలవాటు పడ్డ సగటు జానపద



Scanned with CamScanner

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :9.014(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017),Peer Reviewed and Refereed International Journal
Volume:13, Issue:8(4), August:2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in
DOI: www.ijmer.in.2024/13/08/4


కళాభిమాని పల్లెల్లో ప్రదర్శితమవుతున్న జానపద కళల పట్ల ముఖం చాటేసే దుస్థితి దాపురించింది. ఆధునిక జీవన పోరాటంలో పోటీపడి పరుగులు తీసే మానవాళికి ఆహ్లాదాన్ని ఇచ్చే జానపద కళారూపాలు అక్కరకు రాకుండా పోతున్నాయి. వాటిని వీక్షించే సమయం కూడా లేకుండా పోతుంది. నేటి తరానికి జానపద కళల పట్ల ఉన్న ఈ ఉదాసీనత / నిరాదరణ భావితరాలకు వారు చేసిన నేరంగా పరిగణించవచ్చును. కళ – కళ కోసమే నన్న ఆస్కార్ వైల్డ్ వంటి విమర్శకుల మాట అలా ఉంచితే కళ పరిపూర్ణమైన మానవ జీవన సౌందర్యాన్ని అందలి తాత్వికతను అణువణువునా స్ఫురింపచేస్తుంది.

**ఉపసంహారము :**

కళాకారులకు ఉపాధి కల్పించడం కళారూపాలను పరిరక్షించేందుకు పండుగలు, పెళ్లిళ్లు,విందు వినోదాలలో డి.జె కార్యక్రమాలు, ఆర్కెస్ట్రాలు,పాశ్చాత్య వినోద కార్యక్రమాల స్థానే జానపద కళలను, కళాకారులను ప్రోత్సహించేలా ప్రజలు మరియు ప్రభుత్వాలు ముందడుగు వేయాలి. విద్యావంతులు సైతం పాశ్చాత్య సంస్కృతికి లోనై స్నేహితుల దినోత్సవాలు, రాఖీ పండుగలు వగైరాలకు బదులుగా స్వదేశీ సంస్కృతి సంప్రదాయపు పండుగలు వాటి గొప్పతనం చాటి చెప్పే జానపద కళారూపాలను ఆయా సందర్భానుసారంగా ప్రోత్సహిస్తూ తర తరాలకు అందజేసే బాధ్యతను స్వీకరించాలి.

జానపద విజ్ఞాన పరిశోధకులు మరియు కళాకారులు సామాజిక దృష్టితో ఆయా కళలను అభివృద్ధిపరిచి వ్యాప్తి చేసినచో జనజీవనంలోకి చొచ్చుకుపోతాయి. ఉదాహరణకు గద్దర్,వంగపండు,గోరేటి వెంకన్నలు సామాజిక దృక్పథం గల జానపద కళను ప్రదర్శించారు కావున ప్రజాదరణ పొందారు. విశ్వవిద్యాలయాల్లో ప్రముఖ పండితులను చరిత్ర అధ్యయనకారులను ఆయా విభాగాల బోధకులుగా నియమించినట్లు ప్రఖ్యాత ప్రజాదరణ కలిగిన జానపద కళాకారులను కూడా బోధకులుగా నియమించాలి. రవీంద్ర భారతి లాంటి ప్రముఖ కళాక్షేత్రాలలో జరిగే కళా ప్రదర్శనల్లో జానపద కళలకు సమప్రాధాన్యాన్ని కల్పించాలి. ప్రత్యేక సందర్భాల్లో నిర్వహించే అధికారిక అనధికారిక కళా ప్రదర్శనల్లో జానపద కళలకు ప్రోత్సాహకంగా వినోదపన్నును రద్దు చేయాలి. జానపద కళలను పాఠ్యాంశాలుగా చేర్చి విద్యార్థులకు బోధించాలి. జాతీయ రాష్ట్ర స్థాయిల్లో జానపద కళల అభివృద్ధికై అకాడమీలను ప్రభుత్వం ఏర్పాటు చేసి వాటిని పరిరక్షించాలి. పూర్వం రాజులు జమీందారుల పోషణలో కళా సమితులు – సంఘాలు ఆదరించబడినట్లుగా నేడు గ్రామీణ స్థాయి జానపద కళా సంఘాలు ఏర్పాటు చేసి వాటిని పోషించేలా చర్యలు చేపట్టాలి.

**ఉపయుక్త గ్రంథ సూచి :**

★ తెలుగువారి జానపద కళారూపాలు – డా.మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి.

★ ప్రపంచీకరణ – సంస్కృతి, సంకలనం – తెలకపల్లి రవి, ప్రజాశక్తి వారి ప్రచురణ.

★ జానపద కళలు సమీక్ష వ్యాసం – ఎల్లోరా.



Scanned with CamScanner